
తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక
తెలంగాణ జీవగడ్డ పేపర్,
చానల్‌లో పనిచేయుటకు
జిల్లా స్టాఫర్స్, ఆర్సీలు,
మండల రిపోర్టర్స్ కావలెను.
ఆసక్తి గలవారు వెంటనే
కాల్ చేయండి 7993613224



ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , ఆదివారం 15-03-2026 సంపుటి :02 సంచిక : 160 పేజీలు :04 వెల : 3.00




# టాంజానియాకు టెక్నాలజీ సహకారం

## ముందుకొచ్చిన తెలంగాణ

**హైదరాబాద్, మార్చి 14:**
టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**హైదరాబాద్, మార్చి14:**
గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు.ఇవాళ ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు.

2 లో






# ఖమేనీ, నెతన్యాహు

- ఇజ్రాయెల్ దాడిలో మొజ్తబా ఖమేనీ..
- ఇరాన్ దాడిలో నెతన్యాహు చనిపోయినట్లు వార్తలు వైరల్
- యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా
- భౌతికంగా ఎక్కడా కనిపించని ఇద్దరు నేతలు
- ఖమేనీ కోమాలో ఉన్నారంటూ 'ది సన్' కథనం
- బతికే ఉన్నారుగానీ.. బాగా దెబ్బతిన్నారు: ట్రంప్
- జూమ్‌లో మీడియాతో మాట్లాడిన నెతన్యాహూ
- ఆ వీడియోలో ఎక్కడా కనిపించని విలేకరులు
- అది ఏఐ వీడియో అని పలువురి అనుమానం
- ప్రెస్ కాన్ఫరెన్స్ సమయంలో మోగిన సైరన్లు

# పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదు



# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

హైదరాబాద్, మార్చి14:
గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు.ఇవాళ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు.ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు.అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం 6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి



హెచ్చరించారు.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ సప్లయ్ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 180042500333 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

# ఖమేనీ, నెతన్యాహు-బతికే ఉన్నారా?

న్యూఢిల్లీ, మార్చి 14: “యుద్ధం వచ్చినప్పుడు మొట్టమొదట బలయ్యేది సత్యమే (నిజం)” ..మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికన్ సెనెటర్ హైరామ్ జాన్సన్ సెనెట్‌లో చేసిన ప్రసంగంలో అన్న మాట ఇది! యుద్ధం జరిగిన ప్రతిసారీ అది రుజువవుతూనే ఉంది!! యుద్ధ సమయంలో వచ్చే వార్తల్లో ఏవి నిజాలో, ఏవి అబద్ధాలో.. ఏది ప్రత్యర్థులను మానసికంగా దెబ్బతీయడానికి చేసే ప్రచారమో.. ఏది ఏ ప్రయోజనాన్ని ఉద్దేశించి ఎవరు ఆడే ఆటో.. ఏదీ తెలియదు. “ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ.. ఆపరేషన్ రోరింగ్ లయన్” అనే పేర్లతో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధంలోనూ అదే పరిస్థితి నెలకొంది. యుద్ధం తొలిరోజే మరణించిన ఆయతొల్లా అలీ ఖమేనీ కుమారుడు, ఇరాన్ సుప్రీం లీడర్‌గా నియమితుడైన మొజ్తబా ఖమేనీ కూడా ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో చనిపోయినట్టు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సుప్రీం లీడర్‌గా నియమితుడైనప్పటి నుంచీ ఇప్పటిదాకా ఆయన ఎక్కడా భౌతికంగా కనిపించకపోవడం.. ఆ వార్తలు నిజమేనన్న అనుమానాలకు ఆజ్యం పోస్తున్నాయి. అయితే.. వందలాది మంది ఇరానియన్లు మొజ్తబా చిత్రపటానికి విధేయత (ఆయన నాయకత్వాన్ని బలపరుస్తున్నామని) తెలుపుతున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇరాన్‌లో నేతలు బయటకు రాలేని పరిస్థితులు ఉన్నప్పుడు ఇలా చిత్రపటానికి విధేయత తెలిపే అలవాటు ఉంది.యుద్ధంలో ఆయన తీవ్రంగా గాయపడి కోమాలో ఉన్నందునే వారు ఇలా చిత్రపటానికి విధేయత తెలుపుతున్నారని పలువురు విశ్లేషిస్తున్నారు. ఇజ్రాయెల్, అమెరికా దాడిలో మొజ్తబాకు గాయాలు అయ్యాయని ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ గతంలో ఒకసారి పేర్కొనడం వారి విశ్లేషణకు ఆధారం. తాజాగా బ్రిటిష్ పత్రిక ‘ది సన్’ కూడా.. ఖమేనీ కోమాలో ఉన్నారంటూ ఒక కథనాన్ని ప్రచురించింది. ఆయన ఒకటి లేదా రెండు కాళ్లు కోల్పోయారని.. ఆయన కడుపు, కాలేయం చిట్లిపోయాయని.. వైద్యులు ఆయనకు నిరంతరం చికిత్స అందిస్తున్నారని అందులో పేర్కొంది. మొజ్తబా ఉన్న ఆస్పత్రి విభాగాన్ని భద్రతా బలగాలు తమ అదుపులోకి తీసుకున్నాయని.. ఆయన ప్రత్యక్ష ఆదేశాలు లేకుండానే ఇరాన్ నాయకత్వం ఈ యుద్ధాన్ని కొనసాగిస్తూ ఉండొచ్చని పేర్కొంది. ఇజ్రాయెల్ అధికార వర్గాలు మాత్రం.. మొజ్తబా ఎప్పుడో చనిపోయారని.. కానీ, ఆ విషయాన్ని ఇరాన్ దాచిపెడుతోందని, తొలుత ఆయన కోమాలో ఉన్నారని చెప్పి, ఆ తర్వాత కొన్నాళ్లకు చనిపోయారని ప్రకటిస్తుందని చెబుతున్నాయి. అయితే.. ఇరాన్ ప్రభుత్వ వర్గాలు ఖమేనీ మరణ వార్తలను ఖండిస్తున్నాయి. ఆయన బతికే ఉన్నారనేందుకు నిదర్శనంగా.. ఖమేనీ ప్రకటనను గురువారం విడుదల చేశాయి. కానీ.. ఆయన నిజంగానే బతికే ఉంటే, కనీసం ఒక్క నిమిషమైనా లైవ్ వీడియోలో కనిపించి ప్రజలకు ధైర్యం చెప్పి ఉండొచ్చుకదా? అని ఇజ్రాయెల్ ప్రభుత్వ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఇజ్రాయెల్ సంగతి అలా ఉంటే.. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ వ్యవహారంపై స్పందించారు. మొజ్తబా ఖమేనీ ఏదో ఒక రూపంలో బతికే ఉన్నారుగానీ, బాగా దెబ్బతిన్నారని.. ‘ఫాక్స్ న్యూస్’ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఇక.. ఖమేనీ తీవ్రగాయాలపాలయ్యారని, గుర్తుపట్టలేని విధంగా మారారని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ అన్నారు.

నెతన్యాహు సంగతేంటి?తమ దాడుల్లో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఉన్న రక్షణ కేంద్రం (బంకర్) దెబ్బతిందని, ఆయన మరణించారని పేర్కొంటూ.. ఇరాన్‌కు చెందిన తస్నీమ్ న్యూస్ ఏజెన్సీ, ప్రెస్ టీవీ వంటి సంస్థలు పలు కథనాలను ప్రసారం చేశాయి. ఆ కథనాలకు తగ్గట్టుగానే.. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా.. ఖమేనీలాగానే నెతన్యాహు కూడా ఎక్కడా భౌతికంగా కనపడకపోవడం గమనార్హం. ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన మొదటిరోజు (ఫిబ్రవరి 28వ తేదీన) ఆయన ఒక రికార్డు చేసిన వీడియోను విడుదల చేశారు. మళ్లీ మార్చి 7న... ఇజ్రాయెల్ సైన్యాన్ని అభినందిస్తూ మరో వీడియో విడుదల చేశారు. కానీ, ఆ వీడియో ముందే రికార్డు చేసిందన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. తాజాగా మార్చి 12న ఆయన వీడియో లింక్ ద్వారా మీడియా ముందుకు వచ్చారు. మీడియా అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానం కూడా చెప్పారు. కానీ.. అది కృత్రిమమేధతో ఎడిట్ చేసిన వీడియో అని.. అందులో ఉన్నది నిజంగా నెతన్యాహు కాదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే.. ప్రశ్నలు అడిగిన విలేకరులు ఎక్కడా కనిపించలేదు. వారి గొంతులు మాత్రమే వినిపించాయి. ఆద్యంతం నెతన్యాహు ఒక్కరే తెరపై కనిపించారు. వీడియోలో కొన్ని సందర్భాల్లో ఆయన కుడిచేతికి ఆరు వేళ్లు కనపడ్డాయని.. ఎడమచేతి వేళ్లన్నీ ఒకే పరిమాణంలో ఉన్నాయని.. అది ఏఐ వీడియో కావడం వల్లే అలా జరిగిందన్నది ఆ వీడియోను అనుమానించేవారి వాదన. ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన చాలా యాంత్రికంగా సమాధానాలు చెప్పారని.. ఆయన ఎప్పుడూ చెప్పినట్టుగా నిర్దిష్టమైన సమాధానాల్లా కాకుండా అవి జనరల్ స్టేట్‌మెంట్లలా ఉన్నాయని చాలా మంది అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. పాత్రికేయులు ప్రశ్నలు అడుగుతున్న సమయంలోనే ఇజ్రాయెల్‌లో యుద్ధ సైరన్లు మోగాయి. సాధారణంగా అలాంటి సందర్భాల్లో ఎంత పెద్ద నేత అయినా ఏం జరిగింది? అన్నట్టుగా చూస్తారు. కానీ, నెతన్యాహు కనీసం కనురెప్ప సైతం ఆర్పకుండా, సైరన్ శబ్దాన్ని విననట్టుగా, పట్టించుకోనట్టుగా.. తాను అనుకున్నది చెప్పుకొంటూ పోయారు.

# పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదు



కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని భరోసా ఇచ్చింది. కంగారు పడి కొనుగోళ్లకు దిగవద్దని ప్రజలకు సూచించింది. సాధారణ కంటెయినర్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించింది.తమిళనాడులో ఒక పెట్రోల్ బంక్ నుంచి సాధారణ కంటెయినర్‌లో పెట్రోల్ తరలించిన వైనం తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఈ సూచన చేస్తున్నట్టు తెలిపింది. ఇలాంటి చర్యలతో భద్రతాపరమైన ముప్పు పెరుగుతుందని హెచ్చరించింది. ఇలా పెట్రోల్‌ను విక్రయించిన రిటైల్ ఔట్‌లెట్‌పై తగిన చర్యలు తీసుకున్నామని కూడా పెట్రోలియం శాఖ వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ విక్రయాలకు సంబంధించి పెట్రోల్ పంప్‌లు, డీలర్లకు భద్రతాపరమైన మార్గదర్శకాలు జారీ చేశామని కూడా కేంద్రం పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.ఇక గృహవినియోగ ఎల్పీజీ సిలిండర్‌ల విషయంలో నెలకొన్న భయాందోళనలపై ఇటీవల మార్కెటింగ్ ఆయిల్ రిఫైనరీ విభాగం జాయింట్ సెక్రెటరీ కూడా స్పందించారు. ఎల్పీజీ డెలివరీల్లో ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. గ్యాస్ ఉత్పత్తిని భారతీయ రిఫైనరీలు 30 శాతం మేర పెంచాయని అన్నారు. గృహ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్టు తెలిపారు.ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు బదిలీ చేసింది. కీలక రంగాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా జరిగేలా మార్గదర్శకాల రూపకల్పన, అమలు బాధ్యతలను రాష్ట్రాలకు బదిలీ చేసింది.

## హెల్మెట్-గ్లావ్స్ విసిరికొట్టిన సల్మాన్ అఘాపై ఐసీసీ చర్యలు

ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన రెండో వన్డేలో సల్మాన్ అఘా రనౌట్ వివాదం తీవ్రస్థాయికి చేరుకుంది. ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్రీడాస్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని కొందరు అంటుండగా.. ఇది ఓ అంతర్జాతీయ మ్యాచ్, విజయం కోసం ఆడుతున్నప్పుడు ఇలాంటివి జరుగుతాయంటూ మరికొందరు అంటున్నారు. ఏదేమైనప్పటికీ మైదానంలో అనుచితంగా ప్రవర్తించినందుకు పాక్ ప్లేయర్ సల్మాన్ అలీ అఘాపై ఐసీసీ చర్యలు తీసుకుంది. ఔట్ నిర్ణయం రాగానే హెల్మెట్, బ్యాట్‌ను అఘా విసిరికొట్టాడు. మ్యాచ్ రిఫరీ నీయముర్ రషీద్ ఫిర్యాదు మేరకు లెవల్ 1 నేరానికి అఘా పాల్పడినట్లు ఐసీసీ తేల్చింది.‘క్రికెట్ పరికరాలను అగౌరవపరిచినట్లు అఘాపై ఫిర్యాదు అందింది. మైదానంలోనే అతడు హెల్మెట్, గ్లావ్స్, బ్యాట్‌ను విసిరేసినట్లు తేలింది. గతంలో అతడి నుంచి ఇలాంటి ప్రవర్తన చూడలేదు. అయితే ఇప్పుడు మాత్రం అఘా చేసిన దానికి చర్యలు తీసుకుంటున్నాం. అతడి ఖాతాలో ఓ డీమెరిట్ పాయింట్ జత చేశాం. బంగ్లాదేశ్ ప్లేయర్ లిటన్ దాస్‌తో వాగ్వాదంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అది కేవలం అపార్థంగా పరిగణించాం. మేం చట్టం ప్రకారమే నడుచుకున్నాం. నిష్పక్షపాతంగా వ్యవహరించి ఈ తీర్పు ఇచ్చాం’ అని ఐసీసీ స్పష్టం చేసింది.



## ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా వైదొలిగిన

# ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ పీటర్సన్

ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 2026 సమరం మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఇలాంటి సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు మెంటార్, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. డీసీ మెంటార్ పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెడుతూ ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణం కూడా వెల్లడించాడు. అయితే ఆ పోస్టును హిందీలో పెట్టడం గమనార్హం.'నేను ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు మెంటార్‌గా ఉండటం లేదు. ఆ బాధ్యతలకు కావాల్సినంత సమయం కేటాయించలేకపోతున్నా. అయితే ఈ సీజన్‌లో ఆటగాళ్లంతా అద్భుతంగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అయితే ఫ్యాన్స్‌ను మాత్రం కామెంట్రీ బాక్స్‌లో నుంచి చూస్తా. ప్రపంచంలోనే అత్యుత్తమ లీగ్ ఐపీఎల్. కానీ ఈసారి నేను కొత్త సీజన్ కోసం వేచి చూడలేకపోతున్నా' అని పీటర్సన్ ఎక్స్‌లో పేర్కొన్నాడు.

కారణం ఇదేనా?ఇంగ్లండ్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమని ఇటీవల కెవిన్ పీటర్సన్ ఆసక్తి చూపించాడు. బ్రెండన్ మెకెల్లమ్ నేతృత్వంలో ఇంగ్లండ్ సత్ఫలితాలు సాధించలేకపోతోంది. దీంతో కోచ్ మార్పు ఉండే అవకాశాలను ఉన్నాయి. దీంతో మెంటార్ వంటి బాధ్యతలు ఉంటే అవరోధంగా మారే ప్రమాదం లేకపోలేదు. అందుకే పీటర్సన్ ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్ పదవిని వదిలేశాడంటూ క్రికెట్ వర్గాల్లో చర్చ నడుస్తోంది.











# రూట్ మార్చిన కేరళ స్టోరీ బ్యూటీ!

తెలుగుతో పాటు హిందీలోనూ పలు చిత్రాలలో నటించింది అదాశర్మ . అయితే ఆమె నటించిన 'ది కేరళ స్టోరీ' మూవీ సంచలన విజయాన్ని అందుకోవడమే కాకుండా పలు చర్చలకు తావిచ్చి, ఆమెను వార్తల్లో నిలిపింది. ఆ తర్వాత కూడా అదాశర్మ అలాంటి పాత్రలనే ఎంచుకుంది. అయితే ఇప్పుడు ఆమె రూట్ మార్చింది. లేజీగా ఉండే ఓ సూపర్ హీరో మూవీలో అదాశర్మ నటిస్తోంది. అలసత్వం, అల్లరితనంతో వ్యవహరించే ఈ సూపర్ హీరో మూవీని రాజేశ్ బచ్చాని తెరకెక్కించబోతున్నారు. ఈ సినిమా పేరు 'సూపర్ వెల్లి' తన కొత్త సినిమా గురించి అదాశర్మ మాట్లాడుతూ, 'చాలామంది 'ది కేరళ స్టోరీ 2' రిలీజ్ అయిన తర్వాత ఆ సినిమా గురించి చెప్పమని నన్ను అడుగుతున్నారు. నేను నటించిన సినిమా గురించి మాట్లాడటం సబబు. నటించని సినిమా గురించి మాట్లాడటం కరెక్ట్ కాదు. సీక్వెల్ మూవీలో నటించమని నన్ను అడిగారా లేదా? నేను అంగీకరించానా? లేక తిరస్కరించానా? అనేది కూడా చర్చనీయాంశం కాదు. ఎందుకంటే అది మేకర్స్ కు, నాకు మధ్య జరిగే వ్యవహారం. నిజం చెప్పాలంటే... 'ది కేరళ స్టోరీ' మొదటి భాగానికి, రెండో భాగానికి కథ రీత్యా చాలా తేడా ఉంది' అని తెలిపింది.ఇక తన కొత్త సినిమా గురించి చెబుతూ, 'ప్రస్తుతం నేను 'సూపర్ వెల్లి' అనే సినిమా చేస్తున్నాను. ఈ పాత్ర చాలా విచిత్రంగా ఉంటుంది. ఇలాంటి లేజీ సూపర్ హీరోను మీరు గతంలో ఏ సినిమాలోనూ చూసి ఉండరు. ప్రేక్షకులకు బోలెడంత వినోదాన్ని ఈ సినిమా ఇస్తుంది' అని అన్నారు. ఈ సినిమా గురించి దర్శకుడు రాజేశ్ బచ్చాని మాట్లాడుతూ, 'అదాశర్మ 'కమాండో' లోని భావనారెడ్డి పాత్ర నాకు నచ్చింది. సహజమైన నటన, తెలివితేటలు, చురుకుదనం, విచిత్రమైన వ్యక్తిత్వం వీటన్నింటి సమాహారమే ఆ పాత్ర. ఆ సినిమా చూసిన తర్వాత 'సూపర్ వెల్లి'కి అదాశర్మ కరెక్ట్ అనిపించింది. దాదాపు మూడు సంవత్సరాలుగా ఈ స్క్రిప్ట్ మీద వర్క్ చేస్తున్నాను. ప్రేక్షకులకు కొత్తదనం అందించే సినిమా ఇది' అని అన్నారు. మొత్తం మీద అదాశర్మ తనకున్న ఇమేజ్‌కు పూర్తి భిన్నమైన పాత్రను 'సూపర్ వెల్లి'లో చేస్తోందని అనుకోవచ్చు.

